పూజ్యసార్ గారికి హృదయ పూర్వక ప్రణామములు
అందరి సోదరులకు ప్రణామములు
ప్రస్తుత సెమినారుకు సంబంధించిన అంశము

"MURAD / MALAMITA" (మురాద్ / మలమిత)

## MALAMITA

These persons dress like common people and there is no difference between common people and them. They perform the duties of Sandhya, puja etc like other people but they do not exhibit any miracles and supernatural things and they do not pose themselves as famous people. They may try their best not to reveal themselves in social gatherings and among friends. This third type of people is called Sufi, Sant, Vali, Siddha and Sadhaka. They always do traditional pooja like common people but they always do the internal sadhana also. They progress all the stages of dharma, dhyan, Samadhi etc step by step. They do not reveal the miracles. All their dealings will be like simple grhasta people but they try to maintain friendship and socialization to the extent possible.

Here Ikhlas means inner and outer is the same without any duplicity. They do what they talk and they talk what they do. This type of Sufis is called Malamita. These people have hidden their identity from common people. For their interest, they copy God in this respect because they know that this world is not the place to be revealed. It means that Atma cannot be clearly shown in this world and nothing can be known by these eyes. God has also hidden himself from the eyes of everybody in spite of his presence everywhere. For the same reason, often, generally people think other people in the world to be

similar to them and know them as such. There is neither ahankar in them nor any desire or pomp. These have attained the
state of Abhudiyat.

Sufis of Malamita category inspite of being complete Jnani, do not think or act against Nature. They always have the disposition of a devotee and serf.

Malamita category is much better because common people consider them to be similar to them so that they can be free from ahankar. (Journey to Infinity p172-174).

"మురాద్"

పూజ్య బాబూజీగారు వివిధ తరగతులకు చెందిన శిష్యులగురించి తెలుపుతూ, స్వార్థపరుడు, ఫజ్లి, అహ్లి, భక్తుడు, మురాద్ అని తెలిపియున్నారు.

తమస్వీయ ప్రయోజనాలను పొందగోరు స్వార్థపరులైన శిష్యులు, శ్రీ X అనే వ్యక్తి మహాత్ముడు, దైవ భక్తుడని తెలిస్తే వెంటనే ఆ మహాత్మునితో సంబంధం ఏర్పరచుకొని, ప్రాపంచిక లాభాన్ని పొందాలనే భావంతో అతడి వద్దకు పరుగెడుతాడు. ప్రాపంచిక విషయాలతోనే సంబంధంగల అటువంటి వ్యక్తులు ఏ పని చేయరు. వారు తమ స్వార్థప్రయోజనాలు నెరవేరుటకు సత్సంగంలో పాల్గొంటారు. పొగడ్తలతో కావలసిన విషయాలను నేర్చుకుంటారు. ఆ పని అయిపోయిన తరువాత మెల్లగా జారుకుంటారు. వారి పని నెరవేరక పోయినప్పటికి కూడ వెనుతిరుగుతారు. వారికి ప్రేమానుబంధాలతో ఏమాత్రం పనిలేదు.

ఫజ్లి, తరగతికి చెందినవారు అప్పుడప్పుడు ధ్యానానికి కూర్చుంటారు. అది కూడ ఆనందపూరిత వాతావరణంలో ఉత్సాహమనస్కులై ఉన్నప్పుడు మాత్రమే. వారికి ఎటువంటి హృదయానుబంధం లేదు.

అహ్లి తరగతికి చెందిన వారిలో ఉన్నతమైన ఆరాధనకు సంబంధించిన సంస్కారాలు ఉంటాయి. వారు ఆరాధన చేయాలని, దానిని కొనసాగించాలని కోరుకుంటారు. వారిలో కొందరు పురోగమించి, భక్తుని స్థాయికి చేరుకోవచ్చు. కాని కొందరు ప్రప్రథమం నుండి భక్తుడి స్థితిలోనే ప్రారంభిస్తారు.

గురువును ఎంతో గాఢంగా ప్రేమించువాడే భక్తుడు. అతడు సదా తన గురువులో అంతరంగిక సంబంధాన్ని కలిగి వుంటాడు. ఇటువంటి మనుష్యులు శిష్యుడికి ఉండవలసిన లక్షణాలన్నింటిని కలిగి ఉంటారు.

భక్తులలో ఒకరో, ఇద్దరో, అరుదుగా ""మురాద్'' స్థితిని పొందుతారు. గురువు యొక్క ప్రేమకు లక్ష్య వస్తువు అయినవాడే మురాద్, పేరు మాటలలో చెప్పాలంటే, గురువు దృష్టి సదా అతడిపైనే కేంద్రీకృతమై ఉంటుంది. అతడిని ప్రేమించబడిన వ్యక్తిగా పేర్కొనవచ్చు కూడ. అటువంటి వ్యక్తులు అరుదుగా కనబడతారు.

మురాద్ / మలమితలను, వ్రాతలలోగాని, మాటలులో గాని చెప్పాలనుకోవడం విడ్డూరమే అవుతుంది. అది రెండు హృదయాలలోని అనుభూతికి చెందిన విషయము. అనుభూతి చెందిన తరువాత వారిరువురి, బాహ్య ప్రవర్తనల ద్వారా పై వాటిని ధృవీకరించుకొనుటకు అవకాశము కలుగుతుందనేది నాభావన.

ప్రాణాహుతి సహిత ధ్యానమును పునరుద్దరించి మనకందించిన వారు సమర్థ గురు మహాత్మ శ్రీరామచంద్రజీ మహరాజ్, ఫతేఘర్, ఉత్తరప్రదేశ్ (శ్రీ లాలాజీ) కారణజన్ములు.

వీరు అందించిన సత్యపథ మార్గమును ప్రస్తుత కాలావసారలకనుగుణముగా మార్పు చేసి సవరించి మన కందించిన సద్గురు శ్రీరామచంద్రజీ మహారాజ్ షాజహాన్‌పూర్ (శ్రీ బాబూజీ) గారు, పరంపరలో మన సంస్థను నడిపించుచున్న ఆచార్యులు, ఆధ్యాత్మిక తృష్ణ తప్ప వేరేవాటిని పరిగణలోనికి తీసుకోని పూజ్య డా|| వరదాచారిగారు, పై ఇద్దరి సూచనల మేరకు, సుదీర్ఘ సాధనానుభవము, ప్రస్తుత పరిస్థితులలో సాధనకు ఎదురయ్యే సమస్యలను గుర్తెరింగి వాటిని పరిష్కరించుకొని, సాధనలో పురోభివృద్ధి చెందుటకు, సదామానవాళి శాంతి, ప్రశాంతలతో జీవన విధానము కొనసాగాలనే తపనతో, కదళీఫల విధానములో సూచనలందించుచున్న పూజ్య సార్‌గారు. పైవారి జీవిత చరిత్రలలోనివి, వారు ఆచరించి వాటిలోని సాధక బాధకాలను గుర్తించిన తరువాత వారు మనకిచ్చిన సాధనా మెళుకువలను, తెలిపినవి ప్రస్తుత అంశానికి సంబంధించినవి. ఈ క్రింద పొందుపరచినవి అవగాహన చేసుకొని, మననము చేసుకుంటూ, ఆచరణలో పెట్టుటకు మీ ముందుంచుచున్నాను.

మహాత్ములు యాదృచ్ఛికముగా జన్మించరు. ప్రపంచము వారి రాకకై గాఢ ఆకాంక్షతో ఎదురుచూచినపుడు, వారు జన్మిస్తారు. ఆ విధముగా ప్రకృతి శక్తి మానవ

రూపంలో సమర్థ గురు మహాత్మా శ్రీరామచంద్రజీ మహారాజ్ రూపములో యీ భూమిపై అవతరించినది. భగవంతుని సంకల్పానుసారము, (మాఘమాసం, బసంత్ పంచమి రోజున) 02.02.1873న జన్మించిరి. ఒకరోజు తోటి పిల్లలతో బొంగరముల ఆట ఆడుచుండగా, ఆ బొంగరము గుండ్రముగా తిరుగు చలనము వారి జన్మ కారణమును గుర్తుచేసెను. అప్పటి నుండి ఆయన ఆధ్యాత్మిక కార్యక్రమమునకు పునాది వేయనారంభించిరి. భగవత్ సంకల్పము వలన ఆయన 7 (ఏడు) నెలలలోనే పరిపూర్ణ స్థితికి చేసుకొనిరి. విద్యార్థి దశలోనే ఆయన అంతఃకరణము పరిపూర్ణ తేజోవంతమై ఆయన చైతన్యత ఊర్ధ్వదశలన్నీదాటి అత్యున్నత స్థితికి చేరుకొనెను.

ఆధ్యాత్మిక పరిపూర్ణత మూడు విషయాలపై ఆధారపడి ఉంటుందని శ్రీ లాలాజీ అభిప్రాయము. అవి: (1)గురువు మీద ప్రేమ, (2) గురువుతో సత్సంగము (3) గురువు పట్ల విధేయత.

శ్రీ లాలాజీ గారు నడవడికకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చేవారు. మంచినడతలేనిదే ఆత్మసాక్షాత్కారం అసంభవమని ఆయన నిర్థ్వందంగా ప్రకటించినారు. భగవంతుని పట్ల దివ్యప్రేమతో తొణికిసలాడే హృదయం కలవారు తోటి సహచరులపై మంచి ప్రభావాన్ని చూపగలరనీ, అందుకని అటువంటి పవిత్ర హృదయము గలవారితోనే సహవాసం చెయ్యాలని స్పష్టంగా వివరించారు. యోగికి ఈ క్రింది మూడు విషయాలు వుండాలని చెప్పారు. (1) నిత్య శారీరక రుగ్మత (2) ఆర్థిక కొరత (3) తనలోని లోపాలను ఎత్తిచూపేవారు.

శ్రీ లాలాజీ గారి స్థితి భగవంతుని తరువాత స్థితి అగుట వలన వారు సకల సద్గుణ సంపన్నులు. పరిపూర్ణ వ్యక్తిత్వము కలిగి వున్నారు. వీరు 1931 ఆగష్టు 14న వారి భౌతిక శరీరము విడచి వెళ్ళుసమయమున, వారంతట వారు పూజగదిలోనికి వచ్చి, ప్రక్కమీద పరుండి కనులు మూసికొనిరి. ఆ మూసిన కనులు మరల తెరువలేదు.

మానవ చరిత్రలోనే ప్రప్రథమముగా స్వార్థచింతన, అరాచకత్వము, ప్రబలి రావణ, కంసాదులకు యే విధముగా తీసిపోని మానవ కోటి గత శతాబ్ధి కాలములో పెరిగిపోయినది. అనేక మంది పుణ్య పురుషులు గత 2000 సంవత్సరముల కాలములో

వచ్చినప్పటికి వారి బోధనలను, పెడత్రోవ పట్టించినారు. ఇంకొక అవతారము వుద్భవించుటకు సమయము ఆసన్నము కాకపోవుట చేతను, మత గురువుల వలన మానవాళి మార్పు విఫలమగుటచేతను, ఈ పరిస్థితిని చక్కదిద్దు ఒక

విశిష్ఠమూర్తిమత్వము (Special Personality)ను తయారు చేయుటకు ప్రకృతికడు ఆత్రుతతో ఎదురుచూచినది. ఇప్పటికి వరకు అటువంటి వ్యక్తి అవసరము ప్రకృతికి కలుగలేదు. ప్రకృతికి సృష్టించుట, మరియు మార్పులు చేయు శక్తియే కాక, వినాశనము చేయు శక్తి కూడ కలదు. చక్కదిద్దుటకు యే విధమైన మార్గము కనిపించకపోవుట వలన, ఇరవయ్యవ శతాబ్ధము ప్రథమార్థములో ఒక విశిష్ఠమూర్తిమత్వము ఆవిర్భావమునకు ఆవశ్యకత ఏర్పడెను. అటువంటి వ్యక్తిని తయారు చేయుటకు శ్రీరామచంద్రజీ మహారాజ్, ఫతేఘర్ వారిని ఈ భూప్రపంచమునకు పంపబడిరి. ఆయన తనకు ఒసంగబడిన కార్యము నిర్వర్తించుటకు తగు వ్యక్తి కొరకు నిరీక్షించుచుండిరి.

ఏప్రిల్ 30, 1899 సవత్సరము షాజహాన్‌పూర్ వాస్తవ్యులైన శ్రీ బద్రీ ప్రసాద్ గారికి ఒక పుత్రుడు కలిగెను. ఆపిల్లవానికి రామచంద్ర అని నామకరణము చేసిరి. శ్రీ లాలాజీ గారు తన దివ్య దృష్టితో తాను అన్వేషించుచున్న వ్యక్తి షాజహాన్‌పూర్ నందు ఉదయించెనని తెలుసుకొని ఆ సమయము నుండి ఆయన కార్యము నిర్వర్తించుట మొదలిడిరి. ఆ విధముగా గురువు శ్రీ లాలాజీ మహారాజ్ యొక్క సంరక్షణలోనున్న శ్రీ రామచంద్రజీ (బాబూజీ మహరాజ్ ) ఎల్లప్పుడు తెలియని తపనలో నుండెడివారు.

ఈ తపన పరిపక్వ దశకు వచ్చిన తదుపరి 03.06.1922న ఆయన గురువు యొక్క పాదముల వద్దకు చేరిరి.

వారి ఆదేశానుసారము ధ్యానము చేయ మొదలిడిరి. వారి గురువు ప్రాణాహుతి ప్రభావము వలన వారి స్థితి ఎదిగి వారికి బయట వాతావరణము కంటే భిన్నముగా నున్న వాతావరణములోనికి వెడలిన భావన కలిగెను. ఈ భావన కొన్నిదినములు కొనసాగినట్లు వారు చెప్పిరి. ఈ ధ్యానము వలన, వారికి సరైన గురువు లభించెనను నమ్మకము కలిగి వారిని పూర్తిగా స్వీకరించిరి.

15వతేది ఆగష్టు నెల 1931 వసంవత్సరములో అంతర్గతముగాను, బాహ్యాము

గాను కూడ శక్తి ప్రవహించుచున్నట్లువారు కనుగొనిరి. వారి అంతర్గత వాణి, దీనిని ధృవపరచి ఇది వారి గురువుగారి అనుగ్రహమని తెలియపరచెను. 14వ తేది ఆగష్టు 1931 సంవత్సరములో వారి గురువు గారు మహాసమాధిని పొందిరి. ఇది గొప్ప శక్తిగల మహా పురుషులు వారి శక్తిని మరియొకరికి ఆధీనము చేయుటకు సాధారణముగా అవలంభించు మార్గము. నిజానికిది, వారి గురువు వారిలో ఐక్యమగుటకు ప్రారంభము.

తరువాత 12 సంవత్సరములలో శ్రీరామచంద్రజీ మహారాజ్‌జీ వారికి, ముందున్న, దైవ కార్యము నిర్వ ర్తించుటకు అంతర్గతమైన శిక్షణ వారి గురువుగారిచే యివ్వబడినది. ఇదియేకాక నిద్రావస్థలో, ఎరుకలేని స్థితిలో కూడా, వారి గురువు గారు ఈయనపై పనిచేసిరి. అపుడే వారి గురువు గారితో అంతర్గత సంబంధము కలిగెను.

1944 సంవత్సరములో వారిలో పరిపూర్ణ మైన "శూన్యస్థితి' ఏర్పడి ప్రకృతికి వేరుమార్గము లేక తనలోని శక్తులన్నిటితోను దానిని పూరించెను. వివిధ సంస్థలకు చెందిన యోగులు, వివిధ మతములకు చెందిన బోధకులు వారిలో లీనమై వారి సంస్థలను చక్కదిద్దమని కోరిరి. అటువంటి ""విశిష్టమూర్తిమత్వము''(Special personality) మానవ చరిత్రలోనే ప్రప్రధమంగా 1944 సంవత్సరములో ఆవిర్భవించినది.

వీరి గురువుగారు వీరిలో ఐక్య మై నేను నీవు అయ్యాను, నీవు నేను అయ్యాను, నేను శరీరమైతే, నీవు ఆత్మ వు. అందువలన ఇకపై నువ్వు, నేను, వేరని, ఎవ్వరు అనలేరు, అని శ్రీలాలాజీ గారు చెప్పినారు. ఈ విషయము శ్రీబాబూజీగారు తమస్వీయ చరిత్రలో వ్రాసుకొనిరి.

విశిష్టమూర్తిమత్వము (Special Personality)శక్తులు ఎటువంటివనిన, వారు ప్రకృతి శక్తులన్నిటిని ఆజ్ఞాపించి, అనుసంధానము చేసి, తమకు అనువైన రీతిలో ఉపయోగించు సమర్థులు ఒక అవతార పురుషుని స్థితికి ఏమాత్రము తీసిపోనిది. అయినను ఇది అవతారము మాత్రము కాదు. నాశనము చేయుటయే అవతార పురుషులబాధ్యత కానీ ""విశిష్ట మూర్తిమత్వము''(Special Personality) ఆధీనములో మార్పుద్వారా చక్కదిద్దబడును. అయినను శ్రీరామచంద్రజీ మహారాజ్ (షాజహాన్‌పూర్)

ఎల్లప్పుడు వారి గురువును మరువలేదు. వీరు చేసిన పనులను కూడ వారి గురువునకు దఖలుపరచి, వారి గురువు యొక్క సేవలోనున్న, గుర్తింపులేని మనిషిగాచెప్పుకొనెడి వారు. ఈ విధముగా భగవంతుని ప్రేమలక్ష్యవస్తు వైన(మురాద్) వారు, సద్గురు శ్రీరామ చంద్రజీ మహారాజ్జీ షాజహాన్పూర్.

పూజ్య బాబూజీ గారు వారు రచించిన "సంథ్య సత్వములో'ఆత్మ సమర్పణమునందు, మహర్షులు శిష్యులను "మన్మతులు' "గురుమతులు' అని రెండు ముఖ్యవర్గములుగా విభజించిరి. తొలి వర్గమునకు చెందిన వారు ప్రాపంచిక లాభము దృష్టిలో ఉంచుకొని గురువు వద్దకు వచ్చువారు. వారికోరికలు నెరవేరు ఆశ వున్నంత వరకే వారాతనికి విధేయులై యుందురు. ఈ విషయమున నిరాశ చెందినచో వారిన ఉండరు అట్టి శిష్యులు విషయమున నమ్రతా, విధేయతులన్న ప్రశ్నయే ఉదయించదు. శరణాగతి మాట చెప్పనేల.

గురుమతులనబడు శిష్యులు గురువు యొక్క ఆజ్ఞలను అన్ని విషయములందును తలదాల్చి, అన్ని విధముల, అతనియిచ్ఛకు విధేయులై ఉండజూతురు. విధేయత నమ్రతతో మొదలగును. ఆధ్యాత్మికముగా మహోన్నతస్థితులు సాధించిన గురువు యొక్క మహోత్కృష్టశక్తులచే, గాఢముగా ముగ్ధులమైతిమేని, మన అంతరంగమున, అతని ఆజ్ఞలను శిరసావహించుటకు సమ్మతింతుము. కాని, తరచుగా ఆ ప్రభావము మనము అతని యెదుట ఉన్నపుడే ఉండును. దూరముగానున్నపుడు మనము అతని గూర్చితలచము. కొంత కాలము అతనిని పలుమార్లు కలసికొనుచుండినట్లయిన మనకు ఆ మహాత్మునితో సన్నిహితము కలుగును. అతని సర్వోత్కృష్టత, మన హృదయములో స్థిరపడుట మొదలిడును. ఆధ్యాత్మిక పురోగతికి సంబంధించిన అన్ని విషయములందును మనము అతనిని మనమార్గదర్శకునిగా అంగీకరించుదుము. తత్ఫలితముగా అతనిని మనము తరచు జ్ఞాపకము చేసికుందుము. అతని సమున్నత సామర్థ్యమును గూర్చి మనకు సంపూర్ణముగా నమ్మిక ఏర్పడినపుడే యధార్థముగా మన విధేయత ఆరంభమగును. మనమిట్లు విధేయత కలిగి నిర్దేశించినట్లు సాధన చేయుదుము. మన, చేతలచే, అతనిని తృప్తిపరచజూతుము, మంచి, చెడుల తారతమ్య జ్ఞానము కూడ మన హృదయములో ప్రాముఖ్యతవహించనారంభించును. మనము చెడుల నుండి దూరముగుటకు

ఉత్సహింతుము. అందుమూలమున మనము సదాచార పద్ధతిని అవలంబింతుము. పునర్జన్మల దుఃఖముల నుండి రక్షింపబడుటయే మన మీ పద్ధతిని అవలంభించుట యొక్క ముఖ్యోద్దేశ్యము.

వివేచనాధికారము మనకుండుట వలన, మంచిగాని, చెడుగాని, మన చేతలకు మనమే బాధ్యులము. ఉన్నత దశకు, చెందిన శరణాగతి యందు అట్టివివేచనా శక్తి దాదాపు నశించి, అభ్యాసి, ప్రతిపనియు, గురువు యొక్క యిచ్ఛగా తలచి చేయును. ఇది సరి అవునా? కాదా? అను ప్రశ్న అతని మనస్సున ఉదయించదు. ఎందుకనగా తన గురువు ఇచ్ఛానుసారము, తాను సరియైనదే చేయుచున్నాడని సరియైనది తప్ప, చేయడనియనుట, సంపూర్ణముగా సత్యము.

పూజ్య డా॥ వరదాచారిగారు, వారి జీవితములోని కొన్ని ముఖ్య సంఘటనలు, వారి ధృఢ నిశ్చయము, ధృఢ సంకల్పము, వారిని అందరు ప్రేమ లక్ష్యముగా చేసుకొనుట, మనకు అవగాహన కలుగుతుంది.

వీరు చిన్నతనములోనే, భగవంతుని మీద తెలియని నమ్మకము కలిగి యుండెడివారు. వీరి తాతగారు వీరి నమ్మకమును, సమాధాన పరచుటకు పిల్లల ఆటలు, వివిధ రకాలుగా ఎట్లా చెప్పుతారో, ఆ విధముగా వీరిని ఇంటి వెలుపల ఖాళీ ప్రదేశములోనికి పోయి, తన ముఖమును ఆకాశము పైకెత్తి, కళ్ళు మూసుకొని, నోరు తెరచి నిలబడితే, భగవంతుడు, అతనినోట్లో చెరకు రసం బొట్టు, ప్రసాదించెదరని చెప్పగా, వీరు అదే విధముగా, ఆరు బయట, కళ్ళుమూసుకొని, ఆకాశమువైపు ముఖము పెట్టి, నోరు, తెరచి చాలాసేపు నిలబడగా వీరి తాతగారు, వీరి నోట్లో ఆబొట్టు వేయగా వీరు ఆ తీపికి ఆనందముతో అది భగవంతుడు, తనకు ప్రసాదించెనని గంతులు వేసెను.

1927లో వీరి తాత గారు చాల పెద్దవారయినందున ఇతనిని శ్రీవైష్ణవ పద్ధతికి పరిచయము initiation చేయుటకు నారాయణాచార్యుల వద్దకు తీసుకొనిపోగా, వారు వీరిని చూచి, వీరి భుజములపైవున్నముద్రలు చూచి భగవంతుని కృప, ఇతనికి ముందుగానే వున్నది. మరల ఇతనిని initiation చేయడం భగవదపచారమవుతుందని తెలిపిరి.

వీరు 1921 నుండే వివేకానందుని రచనలతో ప్రభావితమై రాజయోగ సాధన ప్రారంభించిరి. 1937 లో అరవిందో మార్గములో ప్రవేశించుటకు పోగా అరవిందో మరియు మదర్ వీరిని పరీక్షించి వీరిని సాధకులుగా తీసుకొనుటకు అంగీకరించక వారు మిమ్ము్మలను వేరొకరు initiation చేయుదురని తెలిపిరి.

వీరు తిరుపతిలో, తిరుమల తిరుపతి దేవస్థానం స్థాపించిన ప్రాచ్య కళాశాలలోను, తరువాత శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయములలో పని చేయుచున్నపుడు, వీరి యొక్క పనులకు గుర్తింపు, గౌరవము, మరియు పేరు ప్రతిష్టలు వచ్చుటకు ఓర్వలేని వారు, దేవస్థానమువారు వీరి జీతము సగానికి తగ్గించడము, విశ్వవిద్యాలయము వారు వీరికంటే సర్వీసు తక్కువ గలవారికి ఉన్నత ప్రమోషన్లు ఇవ్వడం, వంటివన్నియు ఓర్మితో భరిస్తూ తన సంకల్పము ఏదైతే వుందో దానిపైననే దృష్టి కలగి యుండిరి.

వీరికి డి.టి. తాతాచారియర్ స్వామి, వీరి ఇబ్బందులకు రామాయణపారాయణము చెయ్యమని చెప్పిరి. వీరు అంగీకరించి రామాయణ పారాయణము ఏడుసార్లు చేసినను, వీరి సంకల్పము, ఆయననేతప్ప(పరము) మరి ఇతర వాటికి సంకల్పము చేయలేదు. వీరు వీరి జీవితములోని ప్రతి సంఘటనను, ఆధ్యాత్మికపురోభివృద్ధికి, సోపానములుగా మలచుకొనిరి.

నిజమైన భక్తుని ముంగిటకు భగవంతుడు వస్తాడనేదానికే వీరు ""సంధ్య సత్వము" ను గురించి వీరి అభిప్రాయము హిందు, దినపత్రికలో వ్రాయుట వలన దానిని చదివి చాలామంది, ఢిల్లీలోను, షాజహాన్‌పూర్‌కు, దగ్గరగా వున్న కొంతమంది మాస్టరు గారిని సందర్శించిరి. ఆచార్యుల సేవలకు మాస్టరుగారు, కడు సంతోషము చెంది, డిసెంబరు 1955లో తిరుపతి వచ్చి, ఈ ఆచార్యులను కలసి, వారు ఈ మార్గములోనికి పరిచయము చేయుటకు యిచ్చగించగా, వీరు వినమ్రతతో అంగీకరించిరి. వీరు ఈ ఆధ్యాత్మిక మార్గములో కడు వేగముగా పురోభివృద్ధి సాధించిరి. మాస్టరుగారు అన్నిటిలోను, వీరిని, తనతో సమానముగా భావించెడివారు. ఈ భక్త ఆచార్యులు కడునమ్రతతో, యెల్లపుడు భక్తునిగా కొనసాగి, ఇతరులను, గురువుగారి వద్దకు చేర్చి, దానికొరకై శ్రమించిరి.

ఆధ్యాత్మిక అనుభవము (Experience) లో కాదు అనుభూతులతోనే (Imperience) పొంద దగినదని వారు క్రొత్త పదము "Imperience' ను ఆధ్యాత్మికతలో వాడుకలోనికి తెచ్చిరి.

వీరి ఉపన్యాసములలో భగవద్గీతలో చెప్పినట్లుగా సాధకులను నాలుగు రకములుగా నిర్ణయించవచ్చును. అర్థార్థి, జిజ్ఞాసువు, జ్ఞాని, ముముక్షువు (ముక్తిని కోరువాడు) పూర్తిగా నిరాశా నిస్పృహలతో కృంగిపోయి, దైవ సహాయం అర్థించేవాడు అర్థి. అటువంటివాడు దీర్ఘకాలం నుండి వేధిస్తున్న, బాధనుండి గాక, తక్షణం అప్పుడనుభవిస్తున్న, బాధనుండి విముక్తి కోసం ఆరాటపడతాడు. ఎవరైనా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుంటే అతడు వైద్యుని వద్దకు, తరచుగా వెళ్ళవలసిన అవసరం తగ్గుతుందని, నేననుకుంటున్నాను. అందువలన దీర్ఘకాలిక వ్యాధి, కుటుంబ సమస్యలు, మొదలైన వాటితో, బాధపడేవారు, తేలుకుట్టు బాధపడేవాడు, దేవుని తలచున్నంతగా, తలవరు. ఆకాస్త బాధ తొలగిపోగానే అతడు దైవాన్ని మరచిపోతాడు. అందువలన దేవుడు అతనికి ఎప్పుడు కష్టాలు కలిగించి, అతడు, దేవుని ఆశ్రయించేటట్లు చేయాలన్నమాట. ఆర్థి అనేవాడు అలా వుంటాడు. ధనకాంక్షతో దైవాన్ని ఆర్థించే శిష్యులు ఎందరో వున్నారు. వారి ఆర్థిక స్థితి బాగాలేక, కనీస అవసరాలు కూడ తీరక, ధనంకోరితే, దేవుడు ఆ కోరికలను ఆమోదిస్తాడు ""నన్ను నిరంతరం స్మరించే వారి యొక్క, యోగక్షేమములు నేను చూస్తాను" అని భగవానుడు అంటాడు.

మనలో ఎక్కువ మంది జిజ్ఞాసులు. మనం మేధావులం. మనం ప్రతి విధానాన్ని గురించి తెలుసుకోవాలని, ఇక్కడా, అక్కడా, తిరుగుతాము. సమాచారం సేకరిస్తాము, కాని ఏ ఒక్క విధానాన్ని గురించి మనం పూర్తిగా తెలుసుకోలేము. మనకు ఏది అవసరమో, ఏది మన పురోభివృద్ధికి సహాయకారియో మనకు తెలియదు. సమాచార సేకరణ తప్ప, సత్‌తత్వప్రాప్తికి అంకితమవుతున్న, భావన జిజ్ఞాసులకు వుండదు.

సత్‌తత్వప్రాప్తి కొరకు అంకిత భావనతో చివరి వరకు కృషి చేసి విజయం సాధించేవాడు జ్ఞాని. ""అందరిలోనూ జ్ఞాని నాకు అత్యంత ఇష్టమైనవాడు. అతనికి నాకు భేదము లేదు" అని శ్రీకృష్ణుడు అన్నాడు.

భగవద్గీతలో సాధకులను నాలుగు విధములుగా విభజించినట్లే. గురువర్యులు శిష్యులను కూడానాలుగు విధాలుగా విభజించారు.

1. ప్రేక్షకుడు (on looker) 2. నిర్లిప్తంగా చూసే వాడు (Passive looker) 3. ధనార్జనపరుడు (Money getter) 4. భక్తుడు (Devout disciple). ఈ నాలుగు విధాలైన శిష్యులలో మనం ఏకోవకు చెందుతామో తెలుసుకోవడం అంత కష్టమైనపనికాదు.

శ్రీరామచంద్రజీ మనకు గురువర్యులుగా లభించడం మన అదృష్టము. కాని మనం ఆయనకు తగిన శిష్యులుగా వుండి ఆయనను సంతోష పెట్టవద్దా? అది మన విధి అందువలనే మనము మన గురువర్యులకు తగిన శిష్యులమనిపించుకోవాలని గురువర్యులు ఆశక్తితో అంటూ వుంటారు. ప్రపంచ చరిత్రలో గురువు పేరు, నిలిపే శిష్యులు చాలకొద్ది మంది మాత్రమే వున్నారు. అందుచేతనే కృష్ణుడు ఇలా అన్నాడు ""చాలా మంది ప్రజలలో బహుకొద్దిమంది మాత్రమే జిజ్ఞాసులు వుంటారు. ఆజిజ్ఞాసువులలో నన్ను కోరుకొనే వారు చాల తక్కువ మంది వుంటారు. కొందరు అన్య దేవతలను కోరుతారు. ఆ విధంగా వేళ్ళ మీద లెక్క పెట్టటానికి వీలైనంత తక్కువగా వున్నవారిలో సైతం, వారి స్వలాభానికి నన్ను కోరుతున్నారుగాని, నన్ను నన్నుగా తెలుసుకొన, గోరేవారు, ఒక్కరు కూడా వుండరేమో" గోపికలు కృష్ణుని జగన్మోహనాకారంతో కోరుకున్నారు. కొందరు ఆయనను, యోధుడుగా, రథసారధిగా, కోరుకున్నారు. ఒక్కరు కూడ, భగవంతుని భగవంతునిగా కోరలేదు. గురువునుండి అది కావాలని, ఇది కావాలని, కోరే శిష్యుని కన్నా ""నానుండి మీకు ఏమికావాలి" అని గురువును అడుగుతాడో, అతడే గొప్ప శిష్యుడు, మరియు ఉత్తముడని నేనంటాను.

కఠోపనిషత్తులో ఈ విషయం చాల అందంగా చెప్పబడింది. నచికేతుణ్ణి యమ ధర్మరాజుకు అర్పించిన సందర్భములో ""మీకు నానుండి ఏమి కావాలి? నావలన ఏమి లాభం చేకూరుతుంది? అని నచికేతుడు యమధర్మ రాజుని ప్రశ్నిస్తాడు". నీవు ""ఏమి తెలుసికొనగోరుతున్నావు? అని యమధర్మరాజు నచికేతుణ్ణి అడిగినప్పుడు ""నీలోని

నిన్ను తెలుసుకొనగోరుతున్నాను" అని అంటాడు. ఇది గురువును ఆశ్రయించినపుడు వారిని కోరవలసిన విధానము. బాహ్యరూపంలో నున్న ఆయనను గాక, అనంతత్వముగా నున్న ఆయనను తెలుసుకోవలని అభిలషిస్తున్నాను. మనం మన గురువర్యులకు తగిన శిష్యులుగా, రూపొంది ఆయనను దైవ స్వరూపమని తెలుసుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. చాలా మంది అది చాలా కష్టమైనదని చెప్పినప్పటికీ, అంత అసాధ్య మైనదేమీ కాదు. మనం గురువర్యులతో సంబంధం కంటే, భగవంతునితో సంబంధం మీద ఎక్కువ శ్రద్ధ చూపుతున్నాము.

పై ఇద్దరికి, ప్రేమించే లక్ష్య వస్తువైన, పూజ్యసార్‌గారు గురించి, నేను మీకు, వివరించడము, వెలుతురుకోసరము, సూర్యుని ముందు దివిటీ పట్టడమే అవుతుంది. పూజ్యసార్‌గారు, పూజ్యబాబూజీ గారికి ""మురాద్" అనడానికి 22.10.1979 మాస్టరుగారు వీరికి వ్రాసిన లేఖలో " I have great hope from you " నిదర్శనము పూజ్యసార్‌గారి సుదీర్ఘ సాధనానుభవము, సాధనలో ప్రస్తుత పరిస్థితులలో ఏర్పడు అడ్డంకులు, వాటికి తీసుకోవలసిన మెళుకువలు. వారి రచనలలో, ప్రసంగములలో, కార్యగోష్ఠులలో, మరియు సెమినార్‌లలో విపులంగా వివరించియున్నారు. వాటిని తాను ఆచరించుచు మన చేత ఆచరింపచేయించుచున్నారు. పూజ్యసార్‌గారు సాధనలో ప్రార్థన, 'ఎ' మరియు 'బి' బిందువుల ధ్యానము, క్షాళన, మన చర్యలు దశాదేశముల ఆధారంగా బేరీజు వేసుకోవడం గురించి, వీటి ఆచరణకు అందరికి తెలుపుతూనే వుంటారు.

పూజ్యసార్‌గారు ధ్యానమును గురించి చెపుతూ మన పద్ధతి యొక్క ముఖ్యోద్ధేశ్యము nillness రావాలి. అటువంటి perfection స్థితి కి మనము రావాలి.ఆ stage కి మనము రావాలంటే కాదు. దానికి practical గా అటువంటి nil thought ముందే ఇచ్చేసారు. nil thought ఇది Divine light without luminosity అనేది. nil thought. There is no thought అది. ఏ thought అని పెడతావు దానికి, ఏ thought దానికినప్పుదు, మనకు తెలిసి ఏ idea కూడనప్పుదు, అటువూరికే కూర్చొని surrender యే. నాకు అర్థము కావటము లేదు, నీవు ఏమి చెబితే అదే అని

ఊరుకోవడము. ఇక్కడ మనకిచ్చింది భగవంతుణ్ణే, ఆయన ఇచ్చేసి, భగవత్ తత్వమ్నే భావానికే పూర్తిగ, సరిపడే ఒక భావాన్ని మనకిచ్చేసి, దీనిపై మనస్సు లగ్నం చేయండి. ధ్యానం చేయండి అని, మరియు భగవతత్వము ఏది వుంటే అదే జరుగుతుందిలే, ఊరుకో నీవు, Divine light without luminosity, yield to him depend upon master and keep quiet అని.

పూజ్య బాబూజీ గారు అంటారు 'ఈ రోజుల్లో "మురాద్" కనబడడం మిక్కిలి అపురూపం. అదే విధంగా గురువులు కూడ అరుదు. ఈ రోజుల్లో దేహానికి ఎన్ని రంధ్రాలున్నాయో అంతమంది ""మురీద్" లను చూపగలంగాని "మురాద్" లు మాత్రం చాల అరుదు. అని పూజ్య లాలాజీ గారు నాకు ఒక ఉత్తరంలో వ్రాసారు'. ఇది బాబూజీ గారు చెప్పినదే అయివుండినా, వారు ఎప్పుడు నేను చెప్పుచున్నాను అని కాక , నా గురువుగారు చెప్పుచున్నారనే తెలుపుతారు.

పైన మాస్టర్లందరు గృహస్థులు, ఉద్యోగస్థులు, సంఘముతో సత్ సంబంధాలు కలిగినవారే, కష్టసుఖాలు అనుభవించినవారే. వారు అన్ని రంగాలలో మాస్టర్లే. అయినా, వారు ఏది గాని, మా గురువుగారి కృప, అని అన్నింటిని వారికి దఖలు పరచినవారే. వీరిని శ్రీబాబూజీ గారు చెప్పిన కొందరు ప్రప్రథమంనుండి భక్తుని స్థితి నుండే సాధన ప్రారంభిస్తారనేది వీరికి వర్తిస్తుందని నా భావన.

""మురీద్" అంటే శ్రీబాబూజీ గారు చెప్పిన స్వార్థపరులైన శిష్యుల నుండి, అప్లా శిష్యుల, వరకు అని భావము నాకు స్ఫురించినది. మనలో కూడ అప్లా స్థితి నుండి పురోగమించి, భక్తుని స్థాయికి చేరుకున్నవారుండవచ్చు, మరియు భక్తుని స్థితి నుండి సాధన ప్రారంభించిన వారు కూడ, కొందరు వుండవచ్చు.

మనము ""మురాద్"గా పెంపొందాలంటే శ్రీరామచంద్ర చైతన్యముకనుగుణంగా మనలో మార్పులు సంతరించుకుంటూ వుండాలి. అందరము మురాద్‌లుగా మార్పు చెందుటకు మాస్టరు గారి కృపను ప్రార్థిస్తూ,

అందరికీ నా ప్రణామములు

ఎస్. గోపాలయ్య
అభ్యాసి,
తిరుపతి.